
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక


వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినీమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 305 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 21 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 305 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 21 September 2024 PAGES : 8 PRICE : 5/-

## తిరుమల లడ్డూ కల్తీపై నివేదిక ఇవ్వండి

- ఏపీ ప్రభుత్వాన్ని కోరిన కేంద్ర ఆరోగ్య శాఖ
- తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు తీవ్ర దుమారం
- ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడి
- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని హామీ
- లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్టు నిర్ధారణ





## ఆ నెయ్యిలో కల్తీ జరగలేదు



- క్లారిటీ ఇచ్చిన డెయిరీ సంస్థ
- తమ డెయిరీ నుంచి జూన్, జూలై నెలల్లో నెయ్యి సరఫరా చేశాం
- ఇప్పుడు టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం లేదు
- 25 ఏండ్లుగా తాము డెయిరీ సేవలను అందిస్తున్నాం
- దేశవ్యాప్తంగా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నాం
- ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదు
- టీటీడీ అడిగిన వెంటనే సంబంధిత రిపోర్టును పంపించాం...
- కానీ టీటీడీ నుంచి తమకు స్పందన రాలేదు

## లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమే

- ల్యాబ్ నుంచి వచ్చిన నివేధికల ఆధారంగా కల్తీ జరిగినట్టు గుర్తించి సరఫరాదారు నుంచి నెయ్యి కొనుగోలును ఆపివేశాం
- గత జులై నెలలో లడ్డూలో ఉపయోగించే నెయ్యిని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లతో సమావేశమై శుద్ధమైన నెయ్యిని సరఫరా చేయాలని సూచించాం
- టీటీడీ ఈవో శ్యామలారావు





## అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

- తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైంది
- తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారు
- నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదు
- కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు అసత్యాలే
- వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ

# తాట తీస్తా!

- ఎదురుదాడి చేస్తే భయపడతాననుకుంటున్నారా...
- ప్రకాశం జిల్లా మద్దిరాలపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం
- రచ్చబండకు హాజరైన సీఎం చంద్రబాబు
- ఊరికొక సైకో తయారయ్యాడని విమర్శలు
- భవిష్యత్తు బాగుండాలని మీరంతా ఓట్లేశారు
- కానీ రాష్ట్రం పరిస్థితి చూస్తే వెంటిలేటర్ పై ఉంది.
- ఆక్సిజన్ తీసేస్తే ప్రాణం పోయే పరిస్థితి!
- ఈ సైకోలకు ప్రభుత్వం అంటే లెక్కలేనితనం అని ఆగ్రహం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే ఏర్పాటు చేస్తాం
- అక్టోబరు నెల మొత్తం అర్హులైన పెన్షన్ దారుల నమోదు కోసం కేటాయిస్తాం



ప్రకాశం

ప్రకాశం జిల్లా మద్దిరాలపాడులో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మొన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి శిష్యులు కొందరు తయారయ్యారని విమర్శించారు. ఊరికొక సైకో తయారయ్యారు.. ఆ సైకోలకు ప్రభుత్వం అంటే లెక్కలేని తనం వచ్చిందని మండిపడ్డారు. ఎదురుదాడి చేస్తే భయపడిపోతాం అనుకుంటున్నారు... ఎదురుదాడి చేస్తే నేను భయపడే రకం కాదు... తప్పు చేసిన వాళ్ల తాట తీస్తా అని ఘాటుగా హెచ్చరించారు. ఇవాళ తాను ప్రజలను చూడ్డానికే మద్దిరాలపాడు - మిగతా3లో



## లడ్డూ కల్తీపై సీబీఐ విచారణ జరిపించండి

- అమిత్ షాకు వైఎస్ షర్మిల లేఖ
- వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...
- తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు చిన్న విషయం కాదు
- సజ్జల, విజయసాయిరెడ్డి కూడా వైసీపీలో ఉండరు
- తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న
- జగన్ హయాం నాటి కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని షర్మిల

విజయవాడ

తిరుమలలో లడ్డూ వ్యవహారం దేశ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో తయారయ్యే ఈ లడ్డూలో జంతువుల కొవ్వు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై జగన్ సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. అత్యంత పవిత్రమైన తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు వాడటం చిన్న విషయం కాదని అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. - మిగతా3లో

## చంద్రబాబు జీవితం అంతా

# డైవర్షన్ పాలిటిక్స్

- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే తిరుమల లడ్డూ వ్యవహారం
- తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారం కట్టు కథ
- దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవాలనే ఆలోచన ఉన్న చంద్రబాబు లాంటి అన్యాయమైన వ్యక్తి ఎవరూ ఉండరు
- వంద రోజుల్లో అన్ని వర్గాలను సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నారు
- ఇచ్చిన హామీల నుంచి, ప్రజల నిలదీతల నుంచి దృష్టిని మరల్చడానికి ఈ నాటకం వాడుతున్నారు
- ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి భక్తుల మనోభావాలు, టీటీడీ ఆలయ పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు
- వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తిరుమలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం
- అన్ని రకాలుగా ఫెయిల్ అయిన ప్రభుత్వం...
- ప్రతి అడుగులో డైవర్షన్ చేస్తోంది



విజయవాడ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దేవుళ్లను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. వంద రోజుల పాలనపై ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తిరుమల లడ్డూ తయారిలో కల్తీ నెయ్యి అంటూ కట్టుకథ అల్లారని దుయ్యబట్టారు. గత రెండు రోజులుగా తిరుమల లడ్డూ కల్తీపై వస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. శుక్రవారం తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేమేనా అంటూ ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని - మిగతా3లో



## సుప్రీంకోర్టుకు చేరిన తిరుపతి లడ్డూ వ్యవహారం

- తక్షణమే జోక్యం చేసుకోవాలంటూ పిటిషన్
- సీజేఐ డీవై చంద్రచూడ్‌కి లెటర్ పిటిషన్ పంపించిన సత్యం సింగ్ అనే న్యాయవాది
- నెయ్యిలో కొవ్వు హిందూ మతాచారాలను అతిక్రమించడమేనని వ్యాఖ్య
- హిందువుల మత విశ్వాసాలపై దాడిగా పరిగణించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి





### ముంబయి నటి జెత్వానీ వ్యవహారంలో

## కుక్కల విద్యాసాగర్ అరెస్ట్

- వేరే రాష్ట్రంలో ఉన్న అతడి ఆచూకీ గుర్తించి అరెస్ట్
- స్నేహితుడి సెల్‌ఫోన్ వాడుతున్నట్టు సాంకేతికత సాయంతో గుర్తింపు
- చాకచక్యంగా అరెస్ట్ చేసిన పోలీసులు

# తిరుమల లడ్డూ కల్తీపై నివేదిక ఇవ్వండి

వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో లడ్డూ కల్తీ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరింది.

లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించాల్సిందిగా కోరినట్లు వివరించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ అంశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

**లడ్డూపై వివాదం**

కాగా, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం ఇప్పుడు దుమారం రేపుతున్నది. వైసీపీ హయాంలో లడ్డూ తయారీ కోసం జంతు కొవ్వు వినియోగించారని ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వివాదం రేపాయి. లడ్డూ కోసం ఉపయోగించిన



నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్టు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆఫ్ గుజరాత్ (ఎన్‌డీడీబీజీ) సీఏఎల్ఎఫ్ ల్యాబ్ కూడా నిర్ధారించింది. ఈ ఏడాది జూలైలో లడ్డూను ల్యాబ్‌కు పంపగా, అదే నెల 17న నివేదిక వచ్చింది. ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం.. లడ్డూలో ఆవు నెయ్యి, సో యాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మకజొన్న, పత్తి గింజలతోపాటు చేపనూనె, జంతు కొవ్వు, పామాయిల్, పంది కొవ్వు కూడా వాడారు. ఆ రిపోర్టును గురువారం టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి మీడియాకు విడుదల చేశారు.

**జగన్‌పై ఫిర్యాదు..**

ఇక ఈ అంశంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హిందువుల ఆత్మను హత్య చేశారని వినీత్ జిందాల్ మండిపడ్డారు. హిందువుల నమ్మకాలను, విశ్వాసాలను, ఆలయం పవిత్రతను దారుణంగా దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా, కావాలనే ఇలాంటి చర్యలకు జగన్ మోహన్ రెడ్డి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ క్రమంలోనే జగన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ వ్యవహారంపై కేంద్ర హోం శాఖతో పాటు ఏపీ, ఉత్తరప్రదేశ్ డీజీపీలకు న్యాయవాది వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. జగన్‌తో పాటు అప్పటి టీటీడీ పాలకవర్గం, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత న్యాయ సంహితలోని 152, 192, 196, 298, 358 సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, జాతీయ భద్రతా చట్టం కింద కూడా జగన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# తాట తీస్తా!



-మొదటిపేజీ తరువాయి

వచ్చానని, హంగు ఆర్భాటాల కోసం కాదని అన్నారు. "నేను 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాను. అందరికంటే ఎక్కువ సమయం ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఎన్ని ఆర్భాటాలు చేస్తే ఏమొస్తుందని మిమ్మల్ని అడుగుతున్నా. కానీ నేను కోరుకునేది ఒక్కటే... నేను చేసే ప్రతి పని వల్ల అనుక్షణం మీ జీవితాల్లో వెలుగు రావాలి, మార్పు రావాలి... అందుకోసమే నేను పాటుపడుతున్నా. ఇప్పుడు కూటమి పాలనకు 100 రోజులు పూర్తయింది. నా అనుభవాన్ని గుర్తించి, చరిత్రలో ఎన్నడూ లేనంతగా 93 శాతం స్థానాల్లో మమ్మల్ని గెలిపించారు.

శ్రీకాకుళం నుంచి జైత్రయాత్ర మొదలైంది. కానీ ప్రకాశం జిల్లాల్లో రెండు చోట్ల బ్రేక్ పడింది. దర్శి, యర్రగొండపాలెంలో ఓడిపోయాం. ఉత్తరాంధ్ర ఏజెన్సీ ఏరియాలోనూ అరకు, పాడేరులో ఓటమిపాలయ్యాం. మిగతాచోట్ల అత్యధిక స్థానాల్లో మేం గెలిచామంటే అందుకు కారణం ప్రజలు చూపిన అభిమానమే. ఇది నా జీవితంలో మర్చిపోలేను. భవిష్యత్తు బాగుండాలని మీరంతా ఓట్లేశారు. కానీ రాష్ట్రం పరిస్థితి చూస్తే వెంటిలేటర్ పై ఉంది. ఆక్సిజన్ తీసేస్తే ప్రాణం పోయే పరిస్థితి! అయితే, మీరందరూ ఒక మంచి పని చేశారు. కూటమి నుంచి 21 మంది ఎంపీలను గెలిపించారు. దాని వల్ల ఢిల్లీలో మన పరపతి పెరిగింది. కాబట్టి ఇవాళ రాష్ట్రానికి ఆక్సిజన్ తీసుకొస్తున్నా. కేంద్రం నుంచి మనకు సహకారం అందకపోతే నేను ఎన్ని మాట్లాడినా ప్రయోజనం ఉండదు. ఇదంతా సాధ్యమైంది మీ చొరవ వల్లే. ఆ చొరవే ఈ రాష్ట్రాన్ని నిలబెట్టింది" అని చంద్రబాబు వివరించారు.

**తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చే డాక్టర్లకు ఇదే నా హెచ్చరిక: సీఎం చంద్రబాబు**

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అక్టోబరు నెల మొత్తం అర్హులైన పెన్షన్ దారుల నమోదు కోసం కేటాయిస్తామని తెలిపారు. దివ్యాంగులు... రూ.6 వేల పెన్షన్ కు అర్హులా? రూ.10 వేల పెన్షన్ కు అర్హులా? లేక వారు రూ.15 వేలు పెన్షన్ కు అర్హులా? అనేది పరిశీలించి, పెన్షన్లు ఇస్తామని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్లకు చంద్రబాబు హెచ్చరికలు చేశారు. "వికలాంగులు కానివాళ్లకు కూడా సర్టిఫికెట్లు ఇస్తే, మీ ఉద్యోగాలకే ప్రమాదం వస్తుందని హెచ్చరిస్తున్నా. నేను పేదల పట్ల ఎంత ఉదారంగా ఉంటానో, తప్పులు చేసిన వాళ్ల పట్ల అంత కఠినంగా ఉంటాను. ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను" అని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. ఇవాళ తాను ఇక్కడికి వచ్చింది ప్రజలతో నేరుగా మాట్లాడాలన్న ఉద్దేశంతో అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కారం చేయాలన్న ఉద్దేశంతో వచ్చానని వివరించారు. మద్దిరాలపాడు గ్రామంలో మూడు ఇళ్లకు వెళ్లానని చంద్రబాబు తెలిపారు. తమ 100 రోజుల పాలన పట్ల వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని చెప్పారు.

భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా నెలకు రూ.4 వేలు పెన్షన్ గా ఇస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ లాభం కలగాలన్నది మా లక్ష్యం. పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామని వివరించారు. ఎన్టీఆర్ రూ.35 తో పెన్షన్లకు శ్రీకారం చుట్టి, ఆ తర్వాత రూ.200 చేశారని... తాను ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్లలో రూ.2 వేలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వివరించారు. "ఇప్పుడు దాన్ని రూ.4 వేలు చేశాం. అందుకోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు ఖర్చవుతుంది. ఏప్రిల్ నుంచే పెన్షన్ ఇస్తానని చెప్పాను... ఇచ్చిన మాట ప్రకారం తొలి నెలలో రూ.7 వేలు ఇచ్చాం. ఇటీవల 1వ తేదీ సెలవు వస్తే, ఉద్యోగులు బాధపడకుండా ఒకరోజు ముందే జీతం ఇచ్చాం. మా కూటమి ప్రజాప్రతినిధులు సహా, అధికారులందరూ పేదల ఇళ్లకు రావాలి, మీ కష్టాలు నేరుగా తెలుసుకోవాలి, మీ కష్టాలు చూసి మీతో అనుసంధానం కావాలని కోరుకున్నాం. మనం రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం... మన తర్వాత హర్యానాలో రూ.2,500 ఇస్తున్నారు. మనం ధనిక రాష్ట్రాల కంటే ఎక్కువ పెన్షన్ ఇస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

**ఆ ముఖ్యమంత్రి వస్తున్నాడంటే నాకే ఆశ్చర్యం వేసేది: సీఎం చంద్రబాబు**

ప్రకాశం జిల్లా మద్దిరాలపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, మాజీ సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. ఏనాడైనా పది మందితో అతడు కలిసున్న ఫొటో ఎవరైనా చూశారా? జనాన్ని కలిసి సమస్యను విన్న దాఖలాలు ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు.

"ఆ ముఖ్యమంత్రి వస్తున్నాడంటే నాకు ఆశ్చర్యం వేసేది... రోడ్డు పక్కన పరదాలు కట్టేసేవారు. అతడు ఆకాశంలో వచ్చేవాడు... హెలికాప్టర్ లో వస్తుంటే కింద ఉన్న చెట్లన్నీ కొట్టేసేవారు. అంతేగాకుండా, ఒక కర్ఫ్యూ తరహా వాతావరణం కనిపించేది. ఇష్టమున్నా, లేకపోయినా డ్వాక్రా సంఘాల వారిని బలవంతంగా తీసుకొచ్చేవారు. రాకపోతే పెన్షన్ కట్, రేషన్ కట్! ఆయన సభకు వచ్చినవాళ్లు వెంటనే వెళ్లిపోకుండా చుట్టూరా కందకాలు తవ్వేసేవాళ్లు. ఇలాంటివన్నీ నేను టీవీలో చూసేవాడ్ని. అందుకే, ప్రజలందరూ కలిసి ఆ పార్టీని భూస్థాపితం చేయాలన్న సంకల్పంతో, చరిత్రలో ఎన్నడూ చూడనంత విజయాన్ని సాధించి పెట్టారు" అని వివరించారు.

**క్షమించరాని నేరం చేశారు.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు: సీఎం**

అమరావతి, తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా సీరియస్‌గా ఉన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్నింగ్ ఇస్తున్నారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివరిస్తూనే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు.

'నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోను. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో.. తిరుమలలో దర్శనాలు, భోజనాలు సరిగా లేవు. క్షమించరాని నేరం చేశారు. వదిలిపెట్టేది లేదు. తిరుమలలో సంపూర్ణ ప్రక్షాళన మొదలుపెట్టాం.' అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**పాలన గురించి వారిని అడగాలా..**

'ఏమీ తెలియని %ూ1, ాూ%2 నా పాలన గురించి మాట్లాడుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసుకోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడు. రూ.320 కే కిలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచించవద్దా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

# చంద్రబాబు జీవితం అంతా డైవర్షన్ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టుకు , ప్రధానికి లేఖ రాస్తానని వెల్లడించారు. అన్ని నియమ నిబంధనలు, మూడుసార్లు టెస్టింగ్‌ల తరువాతే వచ్చే రిపోర్టు అనంతరం నెయ్యి లడ్డూ తయారికి వెళ్తుందని అన్నారు. గత టీడీపీ, వైసీపీ హయాంలో నెయ్యి ప్రమాణాలు లేవని టీడీపీ 16 సార్లు, వైసీపీ 18 సార్లు ట్యాంకర్లను తిరిగి పంపించిందని గుర్తు చేశారు.

వంద రోజుల్లో అన్ని వర్గాలను ఏపీ సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. వాటి నుంచి ప్రజలను డైవర్ట్ చేయడానికే తిరుమలకు వచ్చే నెయ్యి కల్తీ జరిగిందని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇది నిజంగా అన్నింటి కంటే ఎక్కువ ఆశ్చర్యం కలిగించే డైవర్షన్. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవాలనే ఆలోచన ఉన్న చంద్రబాబు లాంటి అన్యాయమైన వ్యక్తి ఎవరూ ఉండరు. ఒకవైపున వంద రోజుల చంద్రబాబుపాలనపై ప్రజల్లో కోపం ఉంది. సూపర్ సిక్స్ స్కీమ్స్ ఏమయ్యాయని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఇలాంటి టైంలో ప్రజలను డైవర్ట్ చేయడానికి అల్లిన కట్టుకథే ఈ కల్తీ కథ. ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా... నెయ్యికి బదులు తిరుమల లడ్డూలో జంతువు కొవ్వు వాడారాని ఓ ముఖ్యమంత్రిగా మాట్లాడిన మాటలు ఇవి. నిజంగా సీఎంగా ఉన్న వ్యక్తి ఇలా అబద్ధాలు ఆడటం ధర్మమేనా. కొన్ని కోట్ల మంది ప్రపంచవ్యాప్తంగా తిరుమలేశుడి భక్తులు ఉన్నారు. అలవికాని హామీలు ఇచ్చి ప్రజలందరినీ దారుణంగా సమస్యల్లోకి నెట్టారని అన్నారు. అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం చేశారని



మండిపడ్డారు. విద్యార్థులకు విద్యా దీవెని ఇంకా రాలేదని దీని వల్ల కాలేజీ యాజమాన్యుల సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. ఇంగ్లిష్ మీడియా చదువులు అటకెక్కాయన్నారు. సీబీఎస్ఈ విద్యను తీసేశారన్నారు. వైద్య రంగం చూసుకున్న అదే పరిస్థితి కనిపిస్తోందన్నారు జగన్. ఆరోగ్య శ్రీ బిల్లు కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టారన్నారు. 108, 104 సిబ్బందికి ఇంత వరకు జీతాలు ఇవ్వలేదన్నారు. వైద్య కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో రైతులు పూర్తిగా రోడ్డున పడ్డారని అన్నారు. ఇస్తానన్న 20 వేలు ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు. తాము ఇచ్చే పెట్టుబడి సహాయం కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ క్రాపింగ్, బీమా అన్నింటినీ పూర్తిగా ఆపేశారన్నారు. మళ్లీ ఎరువుల కోసం షాపుల ఎదుట రైతులు క్యూ కడుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో ప్రతి పథకం డోర్ డెలివరీ జరిగేదని... పారదర్శకంగా ఉండేదన్నారు. ఇప్పుడు అది కనిపించడం లేదని ఆరోపించారు. జన్మభూమి కమిటీల వద్దకు వెళ్లాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు జగన్. రెడ్ బుక్ పాలనలో అడ్డగోలుగా న్యాయాన్ని పాతరేసి ధర్మానికి రక్షణ లేకుండా ఇవాళ ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని... దొంగ కేసులు పెడుతున్నారు. ఇష్టం వచ్చినట్టు పాలన చేస్తున్నారు. అన్ని రకాలుగా ఫెయిల్ అయిన ప్రభుత్వం... ప్రతి అడుగులో డైవర్షన్ చేస్తోంది. ఏ స్థాయికి చేరిందంటే... చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో అరాకచక పాలనపై దర్నా చేస్తే... మదనపల్లె ఫైల్స్ కేసు తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ జరిగితే... చంద్రబాబు తొలిసారిగా సీఎం అయినట్టు సంబరాలు చేసుకొని డైవర్ట్ చేశారు.

కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారంతో దారుణ అబద్ధాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీల నుంచి, ప్రజల నిలదీతల నుంచి దృష్టిని మరల్చడానికి ఈ నాటకం వాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి భక్తుల మనోభావాలు, టీటీడీ ఆలయ పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

వైవీ సుబ్బారెడ్డి గొప్ప భక్తుడు ..

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తిరుమలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ల్యాబ్‌లను మెరుగుపర్చామన్నారు. బోర్డు తీసుకున్న నిర్ణయాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండదని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి 45 సార్లు అయ్యప్పమాల వేసుకున్నగొప్ప భక్తుడని కొనియాడారు. తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిగా కావడం ఆంధ్రప్రదేశ్ దౌర్భాగ్యమని అన్నారు .

## ఆ నెయ్యిలో కల్తీ జరగలేదు..

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్ద దుమారం రేపింది. పవిత్రమైన లడ్డూ తయారీలో స్వచ్ఛమైన ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడారనే వార్తలతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ హయాంలో టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన తమిళనాడుకు చెందిన ఏఆర్ డెయిరీ యాజమాన్యం స్పందించింది. తాము సరఫరా చేసిన నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని స్పష్టం చేసింది. తమ డెయిరీ నుంచి జూన్, జూలై నెలల్లో నెయ్యి సరఫరా చేశామని.. ఇప్పుడు టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం లేదని ఏఆర్ డెయిరీ యాజమాన్యం తెలిపింది. 25 ఏండ్లుగా తాము డెయిరీ సేవలను అందిస్తున్నామని..దేశవ్యాప్తంగా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నామని, ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదని చెప్పింది. తాజాగా తమ సంస్థపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో టీటీడీకి అందించే నెయ్యి నాణ్యత ప్రమాణాలపై టెస్టులు నిర్వహించామని పేర్కొంది. ఆ టెస్టుల్లో నెయ్యిలో ఎలాంటి లోపాలు లేవని తేలిందని చెప్పింది. కానీ తమపై విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. టీటీడీ అడిగిన వెంటనే సంబంధిత రిపోర్టును పంపించామని తెలిపింది. కానీ టీటీడీ నుంచి తమకు స్పందన రాలేదని తెలిపింది. కాగా, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో తాను కూడా నాణ్యతా లోపాన్ని గమనించానని తెలిపారు. అందుకే జూలై 6న నెయ్యిని ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపించామని అన్నారు. ఆ ల్యాబ్ పరీక్షలో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్లు నివేదికలు వచ్చాయని చెప్పారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉందని అన్నారు. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్లు ఎన్‌డీడీబీ తేల్చిందని అన్నారు. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందని.. నెయ్యి కల్తీ జరిగిందని తేలిన వెంటనే ఆ సంస్థపై చర్యలకు ఉపక్రమించామని తెలిపారు. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమే

**అమరావతి :** తిరుమల లడ్డూ తయారిలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని టీటీడీ ఈవో శ్యామలారావు స్పష్టం చేశారు. ల్యాబ్ నుంచి వచ్చిన నివేధికల ఆధారంగా కల్తీ జరిగినట్టు గుర్తించి సరఫరాదారు నుంచి నెయ్యి కొనుగోలును ఆపివేశామని పేర్కొన్నారు. శుక్రవారం టీటీడీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లడ్డూ కల్తీపై వివరాలను వెల్లడించారు. తిరుమల ఆలయాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, అటువంటి చోట కల్తీ జరగడం దారుణమన్నారు. ఏపీలో అధికార మార్పిడి జరిగిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. లడ్డూ నాణ్యత, ప్రమాణాలు తగ్గాయని భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు. గత జులై నెలలో లడ్డూలో ఉపయోగించే నెయ్యిని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లతో సమావేశమై శుద్ధమైన నెయ్యిని సరఫరా చేయాలని సూచించామని పేర్కొన్నారు. రూ. 320కు- రూ. 411 కే కిలో నెయ్యిరాదని అందరు చెబుతున్నందునే అనుమానం వచ్చి జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న ప్రభుత్వ ఎన్‌డీడీబీ (నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు) ల్యాబ్‌కు జులై 6న రెండు, జులై 12 న మరో రెండు ట్యాంకర్ల శాంపుల్లను పంపామని తెలిపారు. వారి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నుంచి వస్తున్న నెయ్యిలో ప్రమాణాలు లేవని, జంతువుల కొవ్వును వాడుతున్నారని నివేదిక ఇచ్చిందని ఆయన వెల్లడించారు.

టీటీడీకి సొంత ల్యాబ్ లేకపోవడంతో సరఫరాదారుల నుంచి వచ్చిన నెయ్యిని పరీక్షించలేకపోయారని ఈవో అన్నారు. దీంతో సరఫరాదారులకు కల్తీ నెయ్యి సరఫరా వరంగా మారిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం నాణ్యమైన లడ్డూ భక్తులకు అందుతుందని తెలిపారు. నెయ్యి నాణ్యతను తెలుసుకోవడానికి అడల్ట్రీ ల్యాబ్ టెస్ట్ ఇక్విప్‌మెంట్‌ను విరాళంగా ఇచ్చేందుకు ఎన్డీబీబీ ముందుకు వచ్చిందని, విదేశాల నుంచి యంత్రాలు రావాల్సి ఉందని తెలిపారు.

## ముంబయి నటి జెత్వానీ వ్యవహారంలో కుక్కల విద్యాసాగర్ అరెస్ట్

ముంబై నటి కాదంబరి జెత్వానీకి గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఇబ్బందుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నటి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఇవాళ (శుక్రవారం) వైసీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వేరే రాష్ట్రంలో ఉన్న అతడిని అరెస్ట్ చేసినట్టుగా తెలుస్తోంది. కాదంబరి జెత్వానీ కేసు పెట్టిన తర్వాత కుక్కల విద్యాసాగర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. తన స్నేహితుడి మొబైల్ ఫోన్‌ను వాడారు. అయితే సాంకేతికతను ఉపయోగించి అతడి జాడను పోలీసులు గుర్తించారు. అతడు ఉన్నచోటుకే వెళ్లి అరెస్ట్ చేశారు. కాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నటి కాదంబరి జెత్వానీపై కుక్కల విద్యాసాగర్ చేసిన ఫిర్యాదు ఆధారంగానే ఆమెను పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు. దీంతో ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఈ మధ్యే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ కూడా ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్నట్టు గుర్తించారు. తప్పుడు ఆధారాలు సృష్టించడం, డాక్యుమెంట్ల ఫోర్జరీ, తప్పుడు రికార్డులను రూపొందించడంతో పాటుగా పలు ఆరోపణల వంటి సెక్షన్ల కింద పోలీసులు కేసు పెట్టారు. వీరితో పాటు మరికొందరి పేర్లను కూడా ఈ కేసులో చేర్చారు. ఈ కేసులో దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెన్షన్ కు గురికావడం ఈ కేసు ప్రాధాన్యతను తెలుపుతోంది.

## లడ్డూ కల్తీపై సీబీఐ విచారణ జరిపించండి..

-మొదటిపేజీ తరువాయి

ఈ వివాదం కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసిందని అన్నారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎలా ఈజీగా తీసుకున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ సీరియస్‌గా తీసుకుందన్నారు. ఇది చిన్న సమస్య కాదని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు షర్మిల లేఖ రాశారు. ముఖ్యమంత్రిగా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని... జగన్ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు.

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను జగన్ మోసం చేశారని విమర్శించారు. విశాఖలోని రుషికొండపై కూడా కబ్జాలు చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ తో జగన్ కు ఏమాత్రం పోలిక లేదని అన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తారని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించడం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. జగన్ హయాంలో ఎంపిక చేసిన కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని చెప్పారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు లైట్ గా తీసుకున్నారని ప్రశ్నించారు. లడ్డూ నాణ్యతపై రిపోర్ట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా... దానిపై చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని అడిగారు. లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఆయన నిన్ననే చెప్పారని... ఈ విషయాన్ని ఇన్ని రోజులు చెప్పకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు.

## సుప్రీంకోర్టుకు చేరిన తిరుపతి లడ్డూ వ్యవహారం...

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిసిన నెయ్యి ఉపయోగించారనే వివాదం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు కూడా చేరింది. హిందూ మతాచారాలను అతిక్రమించిన ఈ వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకోవాలంటూ సుప్రీంకోర్టుకు ఓ లెటర్ పిటిషన్ అందింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కి సత్యం సింగ్ అనే న్యాయవాది లేఖ రాశారు. తిరుమల లడ్డూల తయారీలో ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని వెల్లడి కావడంతో జోక్యం చేసుకోవాలని సత్యం సింగ్ అభ్యర్థించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రతి కుటుంబానికి సంక్షేమం..
# ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు

అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు
కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
తప్పులు చేసి ఎదురుదాడి చేస్తే చూస్తూ ఊరుకోం...చర్యలకు వెనుకాడం
వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు....
తిరుమల పవిత్రతను పూర్తిగా దెబ్బతీశారు
కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టి...తప్పు చేయలేదని బుకాయింపా?
గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం
సుపరి పాలన కోసం యజ్ఞంలా పని చేస్తున్నాం
శాఖలపై సమీక్షలు చేస్తుంటే గత ప్రభుత్వ విధ్వంసంపై షాకింగ్ నిజాలు బయట పడుతున్నాయి
ప్రకాశం జిల్లా, మద్దిరాలపాడు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి...ప్రతి కుటుంబానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞంలా పని చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా చేసి చూపుతామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా, మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు.




అనంతరం ప్రజల నుద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**బలవంతంగా సభలకు రావాలనే వేధింపులు లేవు**

"నేను చాలా మంది సీఎంలను చూశాను కానీ...గత ప్రభుత్వంలో ఉన్నటువంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చారా? మీ సమస్యలు అడిగి తెలుసు కున్నారా? పరిష్కరించారా? ఎక్కడికన్నా వెళ్తే ఆ పరిసరాల్లో చెట్లు నరికించే వారు. ప్రజలు ఎవరూ చూడ కుండా పరదాలు కట్టించేవారు. ఇష్టమున్నా, లేకున్నా ప్రజలు ఆయన సభలకు రావాలి.

(తరువాయి 4లో...)

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా పర్యటన విజయవంతంగా ముగిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల పరిపాలన పూర్తి కావడంతో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి జిల్లాకు వచ్చిన ఆయనను ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాలు, (తరువాయి 5లో...)




## వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

### ఒంగోలు పార్లమెంటు పరిశీలకునిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 20)**
ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు పరిశీలకునిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను వైసీపీ కేంద్ర కార్యాలయం ఎట్టకేలకు శుక్రవారం నియమించింది. వాస్తవానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి జిల్లా బాధ్యతలు అప్పగించాలని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అన్ని రకాల ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అయితే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రెండో సారి మంత్రి పదవి విషయంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, పార్టీ ఏర్పాటులో మూల స్తంభంగా నిలిచి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఉన్న ఆయన తన పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి బాలినేని శ్రీనివాసులరెడ్డి జగన్ వెంట నడిచారు. అయితే రెండో సారి మంత్రి పదవి



ఇవ్వకుండా ఆదిములపు సురేష్‌కు అవకాశం ఇచ్చారు. అప్పట్లో తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా బాధ లేదు కాని, తన కంటే జూనియర్‌కు రెండో సారి అవకాశం ఇచ్చి తనను అవమానానికి గురి చేశారని బాలినేని శ్రీనివాసులురెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

**మాగుంట విషయంలోనూ.....**ఒంగోలు పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డికే తిరిగి అవకాశం కల్పించాలని బాలినేని శ్రీనివాసులురెడ్డి అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ బాలినేని మాట పెడచెవిన పెట్టి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించారు. జరిగిన ఎన్నికల్లో దర్శి, యర్రగొండపాలెం తప్ప మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు ఓటమి చెందారు. ఈ క్రమంలో ఎన్నికల సమయంలోనూ జగన్ తన మాట వినలేదంటూ తీవ్ర అసహనానికి గురైన బాలినేని పార్టీ వీడేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే ఈ నెల 18వ తేదీన వైసీపీకి రాజీనామా చేయడం, 19వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో సమావేశం కావడం వడివడిగా జరిగిపోయింది. దీంతో జిల్లాలో పార్టీని (తరువాయి 5లో...)

## సేవ చేయడానికి స్థాయి అడ్డు కాదు

### ఆపదలో ఉన్న వ్యక్తికి సాయం చేసి మానవత్వాన్ని చాటిన ప్రకాశం ఎస్పీ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
సేవ చేయడానికి స్థాయి అడ్డు కాదని, ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేసి మానవత్వాన్ని నిరూపించారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్. తక్షణమే స్పందించి మూర్ఛ వ్యాధి వచ్చిన వ్యక్తికి జిల్లా ఎస్పీ (తరువాయి 5లో...)

## మంత్రి లోకేష్‌ను కలిసిన గునుపూడి


**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 20)**
ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ నామినేటెడ్ పదవి తనకు ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శుక్రవారం అమరావతిలో కలిశారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ గత 40 సంవత్సరాలకు పైగా పార్టీ కోసం చేసిన కార్యక్రమాలను వివరించారు. తాను పడిన కష్టానికి తగిన ఫలితంగా తనకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించాలని అభ్యర్థించారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి కుటుంబానికి సంక్షేమం.. ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు















లేదంటే ఇంటికి వచ్చే నీళ్లో, రేషన్ కట్ చేస్తారు. ఆ అరాచకాలన్నీ భరించలేక ప్రజలు వారి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారు. పాలనలో మార్పులు తీసుకొచ్చి, ప్రజలకు మరింత సేవ అందించాలని నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నరేంద్రమోదీ నిర్ణయించుకున్నాం. ఈ గ్రామంలోనే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి కలిసి సమస్యలు తెలుసుకున్నాను. మీ సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడానికే మీ వద్దకు వస్తున్నా. పఠాన్ ఖాజావలి అనే వ్యక్తి ఇంటికి వెళ్లా. ఆయనకు తల్లి, భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అతని తల్లికి రూ.4 వేలు పెన్షన్ వస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో వారి ఇద్దరి బిడ్డలను చదివించలేకపోయారు. వారిని ప్రభుత్వమే చదివిస్తుంది. ఖాజావలి కుటుంబానికి 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది. 2 బిల్లులు కూడా మంజూరు చేశాం. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.65,150 బిల్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ఆ డబ్బులను మీ అందరి సమక్షంలో వారి కుటుంబానికి ఇస్తున్నాం. దేశంలోనే మొదటిసారిగా ఎన్టీఆర్ పింఛన్ల విధానాన్ని రూ.35లతో ప్రారంభించారు. తర్వాత దాన్ని నేను రూ.70 లకు పెంచాను. 2014లో అధికారంలోకి రాగానే మళ్లీ రూ.2 వేలకు పెంచాను. ఇప్పుడు రూ.4 వేలకు పెంచాను. యేడాదికి సుమారు రూ.35 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు అవుతోంది. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల పింఛన్లు కూడా కలిపి జులైలో రూ.7 వేలు అందించాం. 1వ తేదీన సెలవు రోజు వస్తే ఉద్యోగులు, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఒకరోజు ముందే పింఛన్లు ఇచ్చాం. పేదల సేవలో భాగంగా ప్రతి పేదవాడి ఇంటికి వెళ్లి కష్టాలు తెలుసుకునేలా పింఛన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పెన్షన్లను గత ప్రభుత్వం అస్తవ్యస్థంగా తయారు చేశారు. దొంగ సదరం సర్టిఫికేట్లు తెచ్చుకుని వికలాంగుల కోటాలో పింఛన్లు తీసుకున్నారు. అర్హులందరికీ పింఛను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కానీ తప్పుడు సర్టిఫికేట్లతో లబ్ధిపొందాలని చూస్తే చర్యలుంటాయి. డాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఉద్యోగాలకు ఎసరు వస్తుంది. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉంది. గత ఐదేళ్లు ఊరికో సైకో తయారయ్యాడు. ఎదురుదాడి చేస్తే భయపడటం కాదు...తాటతీస్తా.

**ఇల్లులేని ప్రతి కుటుంబానికి సొంతిల్లు నిర్మాణం**

'ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్లులేవు... వారందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. తద్వారా బలహీన వర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి. మేము అనుకుంటే 2 లక్షల మందితో సభలు పెట్టొచ్చు...కానీ గ్రామ స్థాయిలో అయితే నేరుగా మిమ్మల్ని కలవొచ్చు. నేను వచ్చింది మిమ్మలన్ని చూడటానికి...ఎటువంటి ఆర్భాటాలు, హంగులు లేకుండా వచ్చా. ఆర్భాటాలు చేస్తే ఏమీ రాదు. నేను చేసే పనులతో మీ జీవితాల్లో మార్పులు రావాలనేదే ఆలోచన. గాడి తప్పిన పాలన గాడిన పెడుతున్నాం. ప్రజలు నమ్మి 93 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రాన్ని నిలబెట్టాలి...మీ భవిష్యత్తు బాగుండాలని ఓట్లు వేశారు. గత పాలకుల విధానాలతో అప్పటికే రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది. మీరు 21 మంది ఎంపీలను ఇవ్వడంతో ఢిల్లీలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. కేంద్రం కూడా సహకరిస్తోంది. మీరు చూపిన చొరవే రాష్ట్రాన్ని నిలబెడుతోంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం...**

'విచ్చలవిడితనంతో రూ.10లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి. వాటిని పోగొట్టుకోకూడదు...అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నాం. 7 ప్రధాన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. కేంద్రం నుండి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు...వాటిని మేమొచ్చి ఇవ్వడంతో కేంద్రం నుండి రూ.12 వందల కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ వచ్చింది. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చాలా రాష్ట్రాలు రాష్ట్రవాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్రం వాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించాం. అన్ని వ్యవస్థలను నాశనం చేశారు...విధ్వంసం చేశారు. శ్రమించి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం. ఎవరో ఒకరు వచ్చి మేము అది చేస్తా...ఇది చేస్తా అంటే నమ్మి ఓట్లు వేస్తున్నారు. దీంతో కుదుటపడుతున్న రాష్ట్రాన్ని మళ్లీ కిందకు లాగుతున్నారు. స్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధిని వేగంగా చేసుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

**అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక తెచ్చుకోండి...**

'మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం...కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే మీ భూమి మీకు దక్కకుండా పోయేది. రాజముద్రతో మళ్లీ మీకు పాసుపుస్తకాలు అందిస్తాం. గత పాలకులు ఏం చేసినా చెల్లుతుంది అని వ్యవహరించారు. 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం... దుర్మార్గులు వాటిని కూడా గతంలో మూసేశారు. ఇక్కడే గుండ్లకమ్మ ఉంది...మీకు అవసరమైతే మీ ట్రాక్టర్ తీసుకెళ్లండి, ఎడ్లబండిని తీసుకెళ్లైనా ఇసుక తెచ్చుకోండి. మీకు అందుబాటులో ఉన్న చోటనుండి స్వేచ్ఛగా ఇసుక తీసుకెళ్లండి. మీకు ఎక్కడ కావాలంటే అక్కడి నుండి ఇసుక తీసుకెళ్లండి. కానీ అతిగా తవ్వకుండా భూగర్భ జలాలకు ఇబ్బంది లేకుండా తవ్వకాలు చేయాలని సూచిస్తున్నా. ఇసుక దొరకని ప్రాంతాల వారు 24 గంటల పాటు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. నాసిరకం మద్యంతో గత ఐదేళ్లు విచ్చలవిడిగా దోచేశారు. రూ.90 ఉండాల్సిన క్వార్టర్ ధరను రూ.149లకు అమ్మి దోచుకున్నారు. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది...వాటిని కూడా వినియోగించుకుందాం. పోలవరానికి రూ.12,500 కోట్లు, అమరావతికి రూ.15 వేల కోట్లు, 3 పారిశ్రామిక కారిడార్లకు రూ.5 వేల కోట్లు కేంద్రం ఇచ్చింది. 70 ఏళ్ల పైబడిన వారికి రూ.6 లక్షల దాకా ఆరోగ్య బీమా ఇచ్చింది.' అని సీఎం వివరించారు.

**ప్రజలు బుద్ధి చెప్పడంతో**
**ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే ఏమీ చేయలేదని మాటలు**

ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు...ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కపనైనా చేశారా.? ప్రతి మతస్తుడికి ఆ మతంపై విశ్వాసం ఉంటుంది. తిరుమల పవిత్రను గత పాలకులు దెబ్బతీశారు. లడ్డులో కల్తీ నెయ్యి వాడారు. రూ.320లకే నెయ్యి వస్తుందని కల్తీ నెయ్యితో దేవుడుకి నైవేద్యం పెట్టారు. ఇప్పుడు మేం తప్పు చేయలేదు.... టెండర్లు పిలిచామని బుకాయిస్తున్నారు. కనీసం రూ.500 లకు వచ్చే నెయ్యి రూ.320 లకే ఇస్తున్నారంటే ఆలోచించాలి కదా.? ఈ విధంగా ప్రవర్తిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినవా? వైసీపీ ప్రభుత్వంలో ప్రసాదం, దర్శనాలు, అన్నప్రసాదం ఏమీ బాగోలేవు. నేను సీఎం అవ్వగానే టీటీడీలో కొత్త ఈఓను నియమించి ప్రక్షాళన చేపట్టాం. లడ్డులో నాణ్యత పెంచాం. కల్తీ నెయ్యి తెచ్చి తిరుమల పవిత్రను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టాలా.? నంగనాచిగా మాట్లాడే ప్రజలు నమ్ముతారా.? ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి టీటీడీ ఛైర్మన్ గా చేశాడు...అతని పేరు చెప్పడం కూడా ఇష్టం లేదు...చేసిన తప్పులన్నీ చేసి ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారు.' అని మండిపడ్డారు.

**బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు...**

"మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్ ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు. తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసిన ఎవర్నీ వదలను. 24 గంటలూ నాకు ప్రజలే గుర్తుంటారు. ఏ2 మాట్లాడుతున్నాడు. నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలీదంట. నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్, నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాలు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠీ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ బి సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



























## కరేడు కొత్త పల్లెపాలెంలో పోషణ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 20)

మండల పరిధిలోని కరేడు పంచాయతీ కొత్త పల్లెపాలెం అంగన్‌వాడీ కేంద్రం నందు శుక్రవారం సిడిపిఓ అరుణ ఆధ్వర్యంలో పోషణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం గురించి వివరించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత ,రక్తహీనత నివారించడానికి మనం తీసుకునే ఆహారంలో కచ్చితంగా ఆకుకూరలు ఉండాలి పరిసరాల శుభ్రత వెయ్యి రోజుల సంరక్షణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి.అరుణ, సూపర్వైజర్ నాగలక్ష్మి, హెల్త్ స్టాప్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్త, తల్లులు హాజరయ్యారు.

## దివ్యాంగులకు అన్నదానం

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అందజేత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్, శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కుమారుడు డాక్టర్ రిషిక్ శేఖర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణంలోని జవహార్ నగర్ కాలనీలో గల స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ నందు మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్న వితరణ చేశారు. పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా సత్సంగ సమితి వారు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే అన్న వితరణలో భాగంగా రిషిక్ శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా సత్సంగము నందు డొనేట్ చేసిన విరాళంతో నేడు స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ నందు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ కనకదుర్గ తెలిపారు. ఈ సందర్భంగా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ప్రిన్సిపాల్ భాను, సిబ్బంది విద్యార్థులు డాక్టర్ రిషిక్ శేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ కనకదుర్గను సొసైటీ సిబ్బంది శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయిబాబా సత్సంగ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 20)

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులు, మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎక్కడికక్కడ విచక్షణ రహితంగా చెట్లను నరకడం వల్ల వాతావరణ సమ్మతుల్యం దెబ్బతిని, పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందన్నారు.మానవ మనుగడకు అవసరమైన స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా నేడు లభించే పరిస్థితి లేదన్నారు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, మానవాళికి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలన్నా, వర్షాలు సకాలంలో కురవాలన్నా పచ్చదనాన్ని పెంపొందించవలసిన అవసరం ఉందన్నారు. అందుకోసమే మొక్కలు నాటి వాటిని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు యేసు రత్నం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి. శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్.హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు. మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షర్ఫుద్దీన్, బొట్టు శ్రీనివాసులు, సచివాలయ శానిటరీ కార్యదర్శులు. జి ఎస్ అండ్ జి డి కే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, కరాటి మాస్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు బలంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి









(షణ్ముఖ వెలుగు, సంతమాగులూరు, సెప్టెంబర్ 20)

పంచాయతీలు బలంగా ఉంటేనే గ్రామాలు, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “ ఇది మంచి ప్రభుత్వం “ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగాయి. సంతమాగులూరు మండలం, మిన్నేకళ్ళు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందని రాష్ట్ర మంత్రి రవికుమార్ చెప్పారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు. 40 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని ప్రకటించారు. అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.మూడు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశాం, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని తెలిపారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో అమ్మ క్యాంటీన్లను మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత ప్రారంభించారన్నారు. అతి తక్కువ ధరకే పేదలకు పట్టెడన్నం పెట్టే మంచి కార్యక్రమాన్ని తదుపరి వచ్చిన ప్రభుత్వం చక్కగా కొనసాగిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ నిరంతరాయంగా ఇస్తామన్నారు. మిన్నేకళ్ళు గ్రామానికి రూ.4.20 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. సంకల్పం, చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే అనేక విజయాలు సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మెగా డి ఎస్ సి విడుదల చేయడం పింఛన్లను ప్రభుత్వం సమర్థంగా పంపిణీ చేసిందన్నారు. భారీ వర్షాలు, గోదావరి, కృష్ణా నది వరదలతో గ్రామాలలోని వందల ఇల్లు జలదిగ్బంధంలో చిక్కుకుంటే సీఎం పది రోజులు బస్సులోనే ఉండి యంత్రాంగానికి స్ఫూర్తినిచ్చారన్నారు. ప్రకృతి విపత్తు ప్రభావాన్ని తగ్గించి యంత్రాంగం సమర్థంగా పని చేసిందని వివరించారు.

బాపట్ల జిల్లాలో 30 వేల మంది నిరాశ్రయులైతే సహాయక చర్యలు అందించడంలో వెనుకాడ లేదన్నారు. ఎలాంటి ప్రాణ హాని లేకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా 24 గ్రామాలకు తక్షణమే విద్యుత్ ఇచ్చామన్నారు. ఐదు గంటల్లోనే తాత్కాలిక రహదారులను పునరుద్ధరించామన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పరిపాలనలో నిమగ్నమయిందని చెప్పారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల కొరకు ప్రతి సోమవారం ఒక మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించాలని ఆర్డీవో ను ఆదేశించారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు తొవ్వుకుంటే ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ పథకం కింద రూ.15 వేలు నగదు అందజేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, ఎండిఓ లక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు, ఎంపీపీ యలమంద, సర్పంచ్ ఎం గోవిందమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాటూరివారిపాలెంలో ఇది మంచి ప్రభుత్వం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 20)

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనలతో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూ వంద రోజుల్లో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ సభ్యులు జీ నరసింహారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, హనుమంతరావు, బాబు, రావిపాటి అశోక్, చెన్నారెడ్డి, ఆవులూరి నారాయణ, నరేంద్ర, సర్వేయర్ స్వాతి, పరి టాల గిరి, మహిళా పోలీసు కాటూరి అనూష, పంచాయతీ సెక్రెటరీ సువార్త, తదితరులు పాల్గొన్నారు.



## 25న ఉచిత రక్తనాళాల వైద్య పరీక్ష శిబిరం

### కాకుబాళ్ నాగేష్‌చే కరపత్రం విడుదల



(షణ్ముఖ వెలుగు, ఆదోని, సెప్టెంబర్ 20)




ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా ), వామ్ వారి ఆధ్వర్యంలో ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబళ్ నాగేష్ సౌజన్యంతో ఉచిత రక్తనాళాల పరీక్షా శిబిరం ఈ నెల 25 న బుధవారం ఆదోని పూల బజార్ వాసవి కళ్యాణ మండపం ( వేదిక దాతలు) నందు జరుగుతుందని ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు, భారత సేవా రత్న అవార్డు గ్రహీత వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ శిబిరంలో ఎన్నో రకాల రక్త కణాల లక్షణాలను సంబంధించి వ్యాధులకు, నొప్పి రావడం, నయం కాని పుండ్లు , సిరి పుండ్లు కాళ్ళలో రక్త సరఫరా లేకపోవడం, బొద కాలు, ఉబ్బిన రక్తనాళాలు కనబడడం లాంటి ఎన్నో వ్యాధులకు ఉచిత వాస్కులర్ సర్జన్ కన్సల్టేషన్ అవసరమైన ప్రతి ఒక్కరికి రూ.4,500 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా జరిపి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు తెలుపుతారన్నారు. ఈ శిబిర దాతలు, సౌజన్య కర్తలు అందరికోసం, ఆదోని కోసం, అందరి కోసం అని పరితపించు కాకుబాళ్ నగేష్ అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రం అవోపా వారు వైట్ హౌస్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆదోని పట్టన అవోపా, వామ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, డైమండ్ రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు, వెంకటేష్ బాబు అంజి ,విజయ్ రత్నయ్య, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు, వంకదారు మమతా, గీత మొదలగు వారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం

వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ బి సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం 2:32 గంటలకు 'చతుర్వాటిక విల్లాస్'లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండ్ అయింది. సాయంత్రం 5:30 గంటలకు హెలికాప్టర్ టేక్ ఆఫ్ అయింది. ప్రకాశం జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిసిన గంటల వ్యవధిలోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి భద్రత చర్యలు తీసుకోవడంతోపాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు చేయడంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసింది.

# వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



నిలబెట్టుకునే క్రమంలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని సూత్రప్రాయంగా కేంద్ర కమిటీ తెలిపింది. అయితే తాటిపర్తి అందుకు విముఖత చూపకపోవడంతో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని జగన్ కోరారు. అయితే బూచేపల్లి తన తల్లి బూచేపల్లి వెంకాయమ్మ ఆదేశాలతో ఎట్టకేలకు శుక్రవారం జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. దీంతో జిల్లాలో వైసీపీ పూర్వ వైభవాన్ని తిరిగి పొందుతుందని అధిష్టానం భావిస్తుండగా బాలినేని జనసేన పార్టీలో చేరే లోపు జిల్లాలో ఎన్నో రాజకీయ సమీకరణాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే జిల్లాలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలి జనసేన పార్టీ పుంజుకుంటుందన్న అభిప్రాయం సైతం వ్యక్తమవుతోంది...కాగా పశ్చిమ ప్రాంతంలోని ఒక ప్రతిపక్ష ఎమ్మెల్యే దాదాపుగా బాలినేని బాటలో నడిచేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# సేవ చేయడానికి స్థాయి అడ్డు కాదు



ప్రథమ చికిత్స చేయించి కాపాడారు. ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఒకవైపు నిరంతరాయంగా విధులు, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణ, పరమావధిగా విధులు నిర్వహిస్తున్న ఒక జిల్లా స్థాయి అధికారి తన స్థాయి భేదాన్ని మరిచిపోయి ఆపదలో ఉన్న వ్యక్తికి తక్షణ ప్రథమ చికిత్స అందజేసి ప్రాణాలను నిలిపిన జిల్లా ఎస్పీకి స్థానికంగా అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే .. నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి మద్దిరాలపాడుకు వెళుతున్న మార్గ మధ్యలో ఒంగోలు వుడ్ కాంప్లెక్స్ వద్ద రోడ్డుపై నెల్లూరు జిల్లా, జలదంకి మండలం, 9వ మైల్ గ్రామంకు చెందిన బ్రహ్మయ్య (35 సం) తన ఊరు నుండి విజయవాడలో ఉన్న తన అక్క వద్దకు వెళ్ళడానికి రాత్రి బయలుదేరి ఒంగోలులో దిగారు. ఒంగోలు నుండి విజయవాడకు వెళ్ళడానికి రోడ్డుపై నిలబడి ఉండగా మూర్ఛ వచ్చి పడిపోయాడు. అటుగా వెళుతున్న జిల్లా ఎస్పీ ఆ వ్యక్తిని గమనించి తక్షణమే స్పందించి తన వాహనాన్ని నిలిపి దిగి అతని వద్దకు వెళ్లి పరిస్థితి గమనించి, చేతిలో తాళాలు పెట్టించి, ఆ వ్యక్తి స్పృహలోకి వచ్చిన తర్వాత మంచినీళ్లు స్వయంగా అందచేసి అతని పరామర్శించారు. మూర్ఛ వ్యాధి కారణంగా ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వ్యక్తిని గమనించి అతని ప్రాణాలను నిలబెట్టడంలో ఎస్పీ చూపిన చొరవకు ఆ వ్యక్తి కన్నీటి పర్యంతమై ఎస్పీకి, ఇతర పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకోగా, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ వెంట ఏ ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, జిల్లా పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మన ప్రభుత్వం - మంచి ప్రభుత్వం కార్యక్రమం

## హాజరైన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 20)

మండలంలోని కరేడు పంచాయితీ కొత్తపల్లెపాలెం గ్రామంలో ప్రజావేదికలో పాల్గొని 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానికులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ వస్తోంది. పెన్షన్ మూడు నుంచి నాలుగు వేలకు పెంచాము. డీఎస్సీ ప్రకటించి 16 వేల పోస్టులు భర్తీ చేయబోతున్నాం. ప్రతి నెల ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే పేదల కడుపులు నింపుతున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకాలు కూడా అమల్లోకి రాబోతున్నాయి. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్జీవంగా మార్చి వేలకోట్లు దారి మళ్లించింది. సర్పంచులు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేకపోయారు. ఈ ప్రభుత్వంలో 1500 కోట్లు పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ఒక కిలోమీటర్ సిమెంట్ రోడ్డు కూడా వెయ్యలేదు. ఈ ప్రభుత్వంలో ఒక్క కందుకూరు నియోజకవర్గం లోనే సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు నిధులు రాబోతున్నాయి. 2014-19 మధ్య పల్లెల రూపురేఖలను నారా లోకేష్ ఎలా మార్చారో, ఇప్పుడు పవన్ కళ్యాణ్ పంచాయతీలకు ప్రాణం పోసి వెలుగులు నింపబోతున్నారు. విజయవాడకు వరదలు వస్తే, ఏడుపదుల వయసులో చంద్రబాబు ఎంత కష్టపడ్డారో మనమందరం చూసాం. ఆయన ముందుచూపు, విజనరీ వల్లే బాధితులు త్వరగా కోలుకున్నారు. నాతో సహా అనేకమంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు విజయవాడ వెళ్లి పది రోజులపాటు బాధితులకు అండగా నిలిచాం. చంద్రబాబు గారు వచ్చిన దగ్గరనుంచి రాష్ట్ర ప్రజల గుండెల మీద చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్ర పోగలుగుతున్నారు. బిజెపి సహకారంతో అమరావతి, పోలవరం నిర్మాణాలు ఇకనుంచి ఊపందుకు ఉంటాయి. కొత్తపల్లెపాలెంలో ఇళ్ల స్థలాల సమస్య ఉంది. త్వరలో భూమి కొనుగోలు చేసి స్థలాలు పంపిణీ చేస్తాం. రెవిన్యూ, విద్యుత్ సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్ పరిశ్రమ పనులు పూర్తయ్యాక ఈ ప్రాంత వాసులకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్థానికులకే 90% ఉద్యోగాలు లభించేలా చూసుకునే బాధ్యత నాది అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఏ నమ్మకంతో మీరు నాకు ఓట్లు వేసి గెలిపించారో, ఈ ఐదేళ్లు పరిపాలన చేసి ఆ నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటాను. ముఖ్యంగా మత్స్యకారులు కూటమికి అండగా నిలిచారు. నా గెలుపులో మత్స్యకారుల పాత్ర ఎంతో ఉంది. వైసీపీ ప్రభుత్వంలో, ఈ గ్రామంలో అనేకమందిపై అక్రమంగా కేసులు పెట్టారు. రెవిన్యూ సమస్యలు సృష్టించారు. ఐదేళ్లలో బాధితులందరికీ న్యాయం చేస్తానని మాట ఇస్తున్నాను. అంతకుముందు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన పై పూల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు, కరేడు గ్రామ టిడిపి అధ్యక్షుడు కన్నా ప్రసాద్, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, చెంచురామిరెడ్డి, గ్రామ నాయకులు నాయుడు యానాది, కోటయ్య, మహాప్రసాదు, కొక్కిలిగడ్డ జయరాం, సంకే వెంకటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్, అప్పాడి ప్రసాదు, సింగోతు రాములు, ఏడుకొండలు, వెయ్యాల మహేష్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయుటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 20)



రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు , బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3000 నుంచి ఒకేసారి రూ.4000 లకు పెంచి అత్యంత సాహెూపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని నిన్నటి రోజు వేలాది మంది ప్రజల మధ్య గిద్దలూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించటం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వమన్నారు. గిద్దలూరు పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కారం చేస్తానని, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. అదే విధంగా సగిలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజల పరిరక్షణకు చర్యలు చేపడతామన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో గతంలో ఎంతో అభివృద్ధి చేశానని, భవిష్యత్తులో గతంలో కంటే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, కమిషనర్ వెంకటదాసు, గిద్దలూరు ఎమ్మార్వో ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14, 17 ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ప్రకాశం జిల్లా (ఉమ్మడి) పరిధిలోని అన్ని మేనేజ్మెంట్‌ల పాఠశాలలకు చెందిన అండర్ 14,17 సంవత్సరాల (బాల, బాలికల) ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్.జీ.ఎఫ్ హాకీ సెలెక్షన్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడులో రోప్ స్కిప్పింగ్ , పెంటాథ్లన్ , మల్కాలం సెలెక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊల్లపాలెం సింగరాయకొండ మండలం నందు నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కె.వనజ ఒక ప్రకటనలో తెలిపారు. 26:09:2024 గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని పీఈటీ, పీడీలు ఆసక్తి కలిగిన విద్యార్థులతో ఆన్లైన్ ఎంట్రీ చేసుకుని, మాన్యువల్ ఎంట్రీ ఫార్మ్‌తో వచ్చి సెలెక్షన్స్ లో పాల్గొనగలరని కోరారు. 17 సంవత్సరముల కేటగిరిలో పాల్గొనే ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు, జ్ఞానభూమి చైల్డ్ ఐడి నెంబరు, సంబంధిత ప్రిన్సిపల్ ధ్రువీకరణముతో నిర్వాహకులకు సమర్పించి పాల్గొనవచ్చన్నారు. వివరాలకు రవి(హాకీ) సెల్: 919666067764, కరణ కుమార్ (ఊళ్ళపాలెం) సెల్: 9392538073, మురళీ సెల్ : 8919036160 లను సంప్రదించాలన్నారు.

# పట్టణ ప్రజల నీటి సమస్యను పరిష్కరిస్తాం

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 20)

కనిగిరి పట్టణంలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 14 వ వార్డు రజక వీధిలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నీటి సమస్యపై ఫిర్యాదు చేయగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఏఈ కోటేశ్వరావును పిలిచి, దెబ్బతిన్న పైప్ లైన్ల స్థానంలో నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా రజక వీధికి నీటి సరఫరాను కొనసాగించాలని ఆదేశించారు. ఎక్కడెక్కడ పైప్ లైన్లు అవసరం అవుతాయో మున్సిపల్ ఏఈ తో కలిసి ఆయన పరిశీలించారు. పట్టణంలో ప్రజలు ట్యాంకర్లపై ఎక్కువగా ఆధారపడకుండా సాధ్యమైనంతవరకు పైప్ లైన్ ల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ అన్నారు కార్యక్రమంలో. వార్డు కౌన్సిలర్ దేవకి సత్యవతి, ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్, కాంట్రాక్టర్ మన్సూర్, స్థానిక నాయకులు కోమటికుంట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలోని మంత్రులపై చర్యలు తీసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 20)

హిందూ భక్తుల మనోభవాలను కించపరుస్తూ, ఆగమ శాస్త్రనికి విరుద్ధంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు తయారు చేసే పరమ పవిత్రమైన లడ్డులో పంది కొవ్వు, అవుకొవ్వు, చేపల కొవ్వులతో తయారు చేసిన గత టీటీడీ పాలక మండలిని, తయారుచేయడానికి అనుమతులిచ్చిన గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంభందిత మంత్రివర్గ సభ్యులపైన వెంటనే న్యాయ పరంగా విచారించి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఇసుక పల్లి కామేశ్వర ప్రసాద్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు. ఇటువంటి దుర్మార్గమైన చర్యలు మరలా మరలా జరగ కుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానంను కోరుకుంటున్నానని తెలిపారు.

# వరద బాధితులకు రూ.25,050 చెక్కు అందజేత

## ఎమ్మెల్యే ఇంటూరికి అందజేసిన ఉలవపాడు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవి ఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ వరద భాదితుల సహాయార్థం విద్యార్థినీ, విద్యార్థులు కలెక్ట్ చేసిన రూ.25,050 డిడిని "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి విద్యార్థినీ,విద్యార్థులను, కళాశాల సిబ్బందిని అభినందించారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయరుపై పార్లమెంటులో బిల్లు పెట్టాలి

## ఉద్యోగాలన్నీ మాలలకే వచ్చే పనైయితే వేల పోస్టులు బ్యాక్లాగ్‌గా ఎందుకున్నాయి?

## సెప్టెంబర్ 22న ఒంగోలులో జరిగే వర్గీకరణ వ్యతిరేక సభను విజయవంతం చేయండి

## మాలలకు దళిత నేత నీలం నాగేంద్రరావు పిలుపు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

ఎస్సీ, ఎస్టీలోని కులాలను గ్రూపుల వారీగా విడగొట్టి, క్రిమిలేయర్ ఆంక్షల్ని విధించి రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పును దేశంలోని దళిత, గిరిజనులు వ్యతిరేకిస్తున్నారన్నారు. రాజ్యాంగ సవరణ జరగకుండా షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉన్న కులాలను సుప్రీంకోర్టు తీర్పుతో విడగొట్టలేరని నాగేంద్ర ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయటం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. మనువాదులు మతోన్మాదులు సారథ్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం రిజర్వేషన్లను వర్గీకరించటం కాదని, ఎస్సీ, ఎస్టీలను వర్గీకరించటం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలన్నీ మాలలకే వస్తున్నాయనే ప్రచారంలో వాస్తవం లేదని, ఉద్యోగాలన్నీ మాలలకే వచ్చుంటే ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 27 వేల ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాల్సిన పరిస్థితి వచ్చేదే కాదన్నారు. ప్రశ్నించే తత్వం, పోరాడే శక్తి ఉన్న మాల కులానికి అగ్రకుల, భూస్వామ్య, పెట్టుబడిదారీ సమాజంతో ఘర్షణ ఇతర అణగారిన కులాల ప్రజలకు అండగా నిలిచినప్పుడే మొదలైందన్నారు. అణగారిన కులాల ప్రజల సమస్యల్ని మాల కులస్తులు భుజానికి ఎత్తుకొని మాట్లాడుతున్నందువల్లే అగ్రకుల, మనువాదులు మాల జాతిపై కత్తి కట్టారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో రాజకీయాలను, సామాజిక పరిస్థితులను, చట్టాలను, రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నం మొదలైందన్నారు. రాజ్యాంగాన్ని మనుధర్మ శాస్త్రంగా మార్చే దిశగా ఉన్న మోడీ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తున్నందువల్లే ఎస్సీ ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం సొంత సమస్య సృష్టించిందన్నారు. వర్గీకరణ పేరుతో ఎస్సీ ఎస్టీలను కట్టడి చేయాలని కేంద్రం భావిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు అమలును నీరుగార్చేలా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం వచ్చిందన్నారు. 11 మంది దళితులు అమరులయ్యారన్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో బిల్లు పెట్టి ఎస్సీ ఎస్టీలు ఇచ్చే ఫిర్యాదు మేరకు నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టుకు సవరణ చేశారన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు 400 మంది ఎంపీలను గెలిపించాలని మోడీ ఇచ్చిన పిలుపును దళిత బహుజనులు తిరస్కరిం చారన్నారు. ఇతర పార్టీల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి మోడీకి వచ్చిందన్నారు. అందుకే మోడీ ప్రభుత్వం దేశ జనాభాలో 27 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీల ఐక్యతను దెబ్బతీయాలనే కుట్రకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఆగస్టు 1న సుప్రీంకోర్టు పంజాబ్ రాష్ట్రానికి సంబంధించి ఎస్సీ వర్గీకరణ కేసులో ఇచ్చిన తీర్పులో ఎస్సీలతో పాటు ఎస్టీల వర్గీకరణ కూడా జరగాలని, రిజర్వేషన్ల అమలులో క్రీమీలేయర్ ఉండాలని పిటిషనర్ 'ప్లీ'లో లేని అంశాలను కూడా కలిపి తీర్పు ఇచ్చిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ రిజర్వేషన్లకు పెట్టిన వర్గీకరణ నిప్పు, ఇప్పుడు ఎస్టీ రిజర్వేషన్లకు కూడా అంటుకుందన్నారు. మనువాదుల కుట్రని, బిజెపి కుతంత్రాన్ని దళితులు అర్థం చేసుకోవాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. రాజ్యాంగం వైపు, రాజ్యాధికారం వైపు ఎస్సీ ఎస్టీలు కన్నెత్తి చూడకుండా కట్టడి చేసే ఉద్దేశంతోనే ఎస్సీ ఎస్టీల మధ్య అనైక్యతకు వర్గీకరణను మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చింది అన్నారు. సుప్రీంకోర్టు క్రిమిలేయర్ కూడా ఉండాలని చెబితే, మోడీ క్రిమిలేయర్ అమలు చేయనని చెప్పారన్నారు. పార్లమెంటులో సైతం వర్గీకరణ బిల్లును మెజారిటీ పార్లమెంటు సభ్యులు వ్యతిరేకిస్తున్నారన్నారు. సెప్టెంబర్ 22 ఆదివారం ఒంగోలు పట్టణంలోని నెల్లూరు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సమావేశాన్ని విజయవంతం చేయాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.

# కంభంలో పలు దుకాణాలు తనిఖీ చేసిన పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 20)**

కంభం పట్టణంలోని సింధూరి సూపర్ మార్ట్ లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచాను కంభం ఎస్ ఐ నరసింహారావు సీజ్ చేశారు. సీజ్ చేసిన బాణసంచా విలువ సుమారు రూ.60,000 ఉంటుంది. సూపర్ మార్ట్ యజమాని పై కంభం ఎస్ఐ బి నరసింహారావు కేసు నమోదు చేసారు.

# జాతీయ కోడింగ్ వారోత్సవం సందర్భంగా బగ్ ఫిక్సింగ్, అవుట్‌పుట్ ట్రేసింగ్ కోడింగ్ టెస్ట్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

జాతీయ కోడింగ్ వారోత్సవాన్ని పురస్కరించుకుని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలులో వరుసగా రెండవ రోజు అనగా సెప్టెంబర్ 20న మధ్యాహ్నం 3 గంటలకు బగ్ ఫిక్సింగ్ ,అవుట్‌పుట్ ట్రేసింగ్ కోడింగ్ టెస్ట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు కోడింగ్‌పై అవగాహన పెంచడానికి, వారి ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఒక మంచి వేదికగా నిలిచింది. ఈ ఈవెంట్‌లో విద్యార్థులు తమ కోడింగ్ నైపుణ్యాలను పరీక్షించుకోగలిగారు. ఈ కార్యక్రమంలో విజేతలకు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సరళచే బహుమతులు అందజేయబడ్డాయి. జాతీయ కోడింగ్ వారోత్సవం ద్వారా విద్యార్థినుల్లో కోడింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించి, వారి సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.అనంతలక్ష్మి, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల భవిష్యత్తుకు ప్రాధాన్యంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు సరళ , సుష్మ, హేమ, పావని , ఇతర అధ్యాపక వర్గం సహకారాన్ని అందించారు.

# యువత కోసమే మెగా జాబ్ మేళా

### అనుమోలు సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 20)**

నిరుద్యోగ యువత కోసం టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ యువతీ యువకుల కోసం యువ నాయకులు దామచర్ల సత్య ఆధ్వర్యంలో ఇటువంటి మెగా జాబ్ మేళా నిర్వహించడం మంచి శుభ పరిణామం అని ఆయన ఆకాంక్షించారు. మాజీ మంత్రి పెద్దాయన దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పురుగు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దామచర్ల ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమాలు జయప్రదం చేయాలి

### టిడిపి రాష్ట్ర నాయకుడు దామచర్ల సత్య



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇంచార్జి, సెప్టెంబర్ 20)**

ఈ నెల 22న మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు17వ, వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, జోన్ 1 కోఆర్డినేటర్ దామచర్ల సత్య జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లవరపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఆవిష్కరణ జరుగునని తెలిపారు. మండలంలో పూర్తి అయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు, నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం తో పాటు, రక్త దాన శిబిరం ప్రారంభించినట్లు సత్య తెలిపారు. ఉపాధి అవకాశాల కోసం గ్రామాల్లో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించే విధంగా మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం దామచర్ల ఆంజనేయులు సమస్మరణ సభ జరుగునని తెలిపారు. ఈ సమస్మరణ సభకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు, దామచర్ల జనార్ధన్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూక సాని బాలాజీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. దామచర్ల ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం తో పాటు, జిల్లాలోని దామచర్ల అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని దామచర్ల సత్య తెలిపారు.

# దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఘన నివాళులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 20)**

ఘనంగా ఇరిగినేని తిరుపత నాయుడు జయంతిని పురస్కరించుకుని దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఇరిగినేని తిరుపతి నాయుడు చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షులు నివాళులర్పించారు. వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యాలయంలో కనిగిరి దివంగత మాజీ ఎమ్మెల్యే తిరిగినేని తిరుపతి నాయుడు 81వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

అనంతరం సమావేశంలో వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇరిగినేని తిరుపతి నాయుడు కనిగిరి ప్రజలకు ఎనలేని సేవలను అందించారని తెలిపారు. అలానే వారి సమయంలో వికలాంగులకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అలానే మంచి పరిపాలన అందించాడని అన్నారు. చెరువుల సుందరీకరణ వంటి పనులను వారు చేశారని తెలిపారు. అదే విధంగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో వికలాంగులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలానే ఇరిగినేని ఆశయాలను నిరంతరం ముందుకు కొనసాగిస్తానని అన్నారు అనంతరం దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య మాట్లాడుతూ ఇరిగినేని తిరుపతి నాయుడు లాంటి మహానేతను స్మరించుకోవడం ఆనందం అని అన్నారు వారి సేవలను నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు అని అన్నారు అనంతరం వికలాంగుల హక్కుల వేదిక సీనియర్ నాయకులు పాలు అడుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు జయంతి రాష్ట్ర కార్యాలయంలో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు వారి సేవలను కనిగిరి నియోజకవర్గం ప్రజలందరూ మర్చిపోరని అన్నారు వారి సమయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాలనీలు ఏర్పాటు చేసి వారి నివాసాలకు ఆయన ఎంతో సహాయ సహకారాలు అందించారని అన్నారు ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య వికలాంగులకు వేదిక సీనియర్ నాయకులు పాలడుగు నాగేశ్వరరావు వికలాంగుల హక్కుల వేదిక మహిళా నాయకురాలు శ్రీరామ లక్ష్మి రాష్ట్ర బిజెపి నాయకులు ఒలేటి రాధాకృష్ణమూర్తి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రాహ్మణ సత్ర సేవా సంఘం వెలుగొండ కార్యదర్శి చకిలం మురళీకృష్ణ కార్యనిర్వాహక కార్యదర్శులు సాదు చలపతిరావు అయినంపూడి చంద్రశేఖర్, బిజం వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్చార్జి , సెప్టెంబర్ 20)**

ఈ నెల 27, 28, 29 తేదీలలో పామూరులో జరిగే ప్రకాశం జిల్లా సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాలలో అనూహ్యమైన మార్పులు జరిగిన నేపథ్యంలో కమ్యూనిస్టులు కూడా దానికి సరిపడా సైద్ధాంతిక శిక్షణ జరపటం ఆవశ్యకతగా ఏర్పడిందన్నారు. పార్టీ కేడర్లో సైదాంతిక అవగాహన రాజకీయ చైతన్యం కల్పించాలని ఉద్దేశంతో ఈ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు, పార్టీ ప్రధాన బాధ్యులు పామూరులో జరిగే జిల్లా స్థాయి తరగతులకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, ఏఐటియుసి నాయకులు ఆవుల యోగయ్య, గుంటూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చీమలమర్రిని పరామర్శించిన బ్రాహ్మణ సంఘం నాయకులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 20)**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే పిఏ చీమలమర్రి ప్రసాద్ రావును కనిగిరి నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ నాయకులు పరామర్శించారు ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయనను నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో బ్రాహ్మణ సంఘం నాయకులు దూళిపాళ్ల వీరభద్రయ్య, దూళిపాళ్ల మల్లికార్జునరావు, సింగంపల్లి రాంప్రసాద్, సంగరాజు సాయి మనోజ్, సాదు చలపతిరావు, చకిలం మురళీకృష్ణ, రాళ్లపల్లి ప్రసాద్, అయినంపూడి చంద్రశేఖర్, వికలాంగుల నాయకులు పాలడుగు నాగేశ్వరరావు, దళిత నాయకులు దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన



## ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**గంటల వ్యవధిలోనే ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం జిల్లాలోని మద్దిరాలపాడులో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ఏరియా వద్ద గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠీ ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామంలో సభలో ముఖ్యమంత్రి పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా హెలిప్యాడ్, వి. ఐ.పి రూట్ రూట్ బందోబస్తు మద్దిరాలపాడులోని సభా, పలు గృహాలను సందర్శించే ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలను గుంటూరు రేంజ్ ఐజి, జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. పోలీస్ శాఖతోపాటు ఇతర శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన హోంగార్డు నుంచి అడిషనల్ ఎస్పీ వరకు అందరిని జిల్లా ఎస్పీ అభినందించారు.





# బాబు ఏ మైంది.. నీ హామీల డప్పు..

- సూపర్ సిక్స్ ఎక్కడా ..?
–వంద రోజుల 'మంచి పాలన కాదు.. దుష్టపాలన'
–దేవుళ్ల ప్రసాదాలపై అనుచిత వ్యాఖ్యలు తగవు
–చంద్రబాబు పై వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ధ్వజం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 20)**

సూపర్ సిక్స్ అంటూ రైతులు, మహిళలు, పిల్లలను మోసం చేశావ్.. కుట్రలు, దాడులు.. ఆరాచకాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చావు.. ఇదేనా.. నీ వంద రోజుల మంచి పాలనా..! బాబు ఏ మైంది.. నీ హామీల డప్పు ..! అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం దద్దాల నారాయణ యాదవ్ విలేకర్లతో మాట్లాడారు. ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేయడమేనా.. నీ 'మంచి ప్రభుత్వం' పాలన అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచి.. రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని దూరం చేయడమే.. చంద్రబాబు సర్కార్ వంద రోజుల ట్రాక్ రికార్డ్ అని ఘాటుగా విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలకు సున్నం పెట్టారు. తల్లికి వందనం ఎక్కడా..? పెట్టుబడి సాయం ఎప్పుడు ఇస్తారు..? ప్రతి మహిళకు నెలకు రూ 1,500లు ఏవీ, ఉచిత బస్సు ఏమైంది..? యువతకు ఉద్యోగాలు ఏవీ..?ప్రతి ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఎప్పుడిస్తారూ అని దద్దాల నారాయణ సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రచారంలో ప్రచార డప్పు మ్రోగించిన చంద్రబాబు.. కనీసం వాటి అమలుపై దృష్టి సారించకుండా కుంటి సాకులు చెప్తున్నాడని తీవ్రంగా మండి పడ్డాడు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 87 శాతం హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. నాడు తొలి కేబినెట్‌లోనే అనేక మంచి నిర్ణయాలు తీసుకుని దేశానికే ఆదర్శంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని కొనియడారు. చంద్రబాబు సాగించిన వంద రోజుల మంచి పాలన కాదని.. దుష్టపాలన అని తీవ్రంగా విమర్శించారు.

**లడ్డు ప్రసాదంపై అనుచిత వాఖ్యలు తగవు..**

కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం చంద్రబాబు దేవుళ్ల ప్రసాదాలపై రాజకీయాలు చేస్తున్నారని దద్దాల నారాయణ యాదవ్ ఘాటుగా విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా చంద్రబాబు చేస్తున్న వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. టీటీడీ లడ్డు ప్రసాదంపై అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు టీటీడీ లడ్డు ప్రసాదంపై వివాద స్పద వాఖ్యలు చేశారని ఆరోపించారు. కేవలం ప్రతిపక్షంపై బురద జల్లెందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతినే విధంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు.

# సింగరాయకొండ పంచాయితీలో రెండు కుర్చీలు మాయం

## ఒక అధికారి ఇంటి వద్ద ప్రత్యక్షం
## పంచాయతీ కుర్చీలు పరుల పాలు
## చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 20)**



సింగరాయకొండ మేజర్ పంచాయితీ కార్యాలయంలో రెండు ఖరీదైన కుర్చీలు మాయం అవినాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. అయితే ఈ నేపథ్యంలో భాగంగా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ డాక్టర్ కుంభ నాగమణి సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఆమె సాధారణ సమావేశానికి సంబంధించిన అవసరం నిమిత్తం కోసం 2015సంవత్సరంలో 18 వార్డులకు కాను 18 కుర్చీలు పంచాయితీ నిధులతో అప్పట్లో కొనుగోలు చేశారు సదరు కుర్చీలు 2015వ సంవత్సరం నుంచి 2023,,,,,,, 2024 సంవత్సరం వరకు ఉన్నాయి అయితే ఇటీవల కాలంలో ఒక పంచాయతీ అధికారి తాను సదరు కుర్చీలపై కన్ను వేశాడు ఎలాగైనా సరే ఈ కార్యాలయంలో ఖరీదైన రెండు కుర్చీలను తన ఇంటికి తీసుకుని వెళ్లి వాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాడు. సదరు ప్రభుత్వ ఉద్యోగస్తుడు ఒకరు ఇటువంటి దారుణమైన పరిస్థితికి దిగజారటం ఎంతవరకు సమంజసం అని పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ఏ పంచాయతీ కార్యాలయంలో అయినా ప్రభుత్వం నిధులు గోల్మాల్ చేసి ఫేక్ లెక్కలు చూపించి రికార్డులు తారుమారు చేసి ఖర్చు పెట్టని వాటికి ఖర్చుపెట్టినట్లుగా నకిలీ బిల్లులు సృష్టించి పంచాయతీ నిధులు ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసిన సంఘటనలు ఈ గ్రామపంచాయతీలో ఏ నోట పట్టిన ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇంత దిగజారుడు పరిస్థితికి గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక అధికారి రెండు ఖరీదైన కుర్చీలను తన నివాస గృహం వద్దకు తీసుకువెళ్లి ఉపయోగించుకుంటున్నాడు అంటే ఆయన పంచాయితీ నిధులను ఏ మేరకు దోసుకున్నాడు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా సంబంధిత శాఖ పై అధికారులు కునుకు తీస్తున్నారా అన్న ప్రశ్న కూడా సందేహం వ్యక్తం అవుతుంది. ఖరీదైన రెండు కుర్చీలతో పాటు ఇంకా అన్న ప్రశ్న కూడా సందేహం వ్యక్తం అవుతుంది ఖరీదైన రెండు కుర్చీలతో పాటు ఇంకా ఇతరేతర సామాగ్రి ఇంకా ఏ మేరకు దొడ్డిదారిన తరలించాడు అని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మాజీ సర్పంచ్ కుంభా నాగమణి పంచాయతీ గ్రామ వార్డు సభ్యులకు పంచాయతీ నిధులతో 18 కుర్చీలు కొనుగోలు చేసి గ్రామపంచాయతీ సమావేశాలప్పుడు వాటిని వార్డు సభ్యులు ఉపయోగించుకుంటారని మీటింగులకు సంబంధించిన ఆ సమయంలో ఈ 18 కుర్చీలు సమావేశాల్లో కనబడతాయి అంతవరకు బాగానే ఉంది. ఆ 18 కాను 16 కుర్చీలు మాత్రమే పంచాయతీ కార్యాలయంలో దర్శనమిస్తున్నాయి మిగిలిన రెండు కుర్చీలు పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక అధికారి తీసుకువెళ్లి తన ఇంటి వద్ద ఆ కుర్చీలను ఉపయోగించుకుంటున్నాడు అంటే ఇది ఎంతవరకు సమంజసం అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై విషయంపై సింగరాయకొండ ఎంపీడీవో ఈవో ,ఆర్డీవో,బీపీఓ, డిఎల్పిఓ, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎంతవరకు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# రాజాల పేరారెడ్డి పదో వర్ధంతి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 20)**



రాజాల పేరారెడ్డి పదో వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. స్వర్గీయ శ్రీ పేరారెడ్డి 32 సంవత్సరాలు మాలెపాడు పంచాయతీకి ఏకగ్రీవ సర్పంచిగా చేసి రాష్ట్రపతి ప్రశంసా పత్రాన్ని పొందారు, కొండేపి మార్కెట్ కమిటీకి మొట్టమొదటి(1994) ఏఎంసీ చైర్మన్‌గా చేశారు.

# ఇది మంచి ప్రభుత్వం

## కరపత్రాన్ని ప్రజలకు చూపుతున్న తహసిల్దార్ జ్వాలా నరసింహారావు



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 20)**

రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం!అని ప్రజల చేత అనిపించుకుంటుందని మండల తహల్దార్ జ్వాలా నరసింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్రిపూడిలో కరపత్రాన్ని ప్రారంభించిన సందర్భంగా తొలిసారిగా గ్రామ పెద్ద రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బి.ఎల్.ఎన్ శాస్త్రి గృహం వద్ద కరపత్రాన్ని చూపుతూ ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ కార్యక్రమాల గురించి వివరించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర టిడిపి పరిశీలకులు,

## జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 20)**



రాష్ట్ర మానవ వనరుల, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కార్యాలయంలో రాష్ట్ర టిడిపి పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిని పలువురు



అభినందనలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను కూడా మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. శాసనాల వెంట రాష్ట్ర కాపు సంఘం నాయకులు, ప్రముఖ న్యాయవాది చెన్ను శివప్రసాద్, తెలుగు యువత నాయకులు శానసాల రంగనాథ్, తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 20)**



విజయవాడ నగరంలోని వరద బాధితుల సహాయార్ధం ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరీ నారాయణ తన సొంత నిధులతో రూ.2,75,000 ల విలువచేసే నాణ్యమైన దుప్పట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో కంద్రికలోని పలు కాలనీలలో మరియు అరిపిలాల గ్రామంలో, ఎస్సీ కాలనీలో మరియు పలు ప్రాంతంలోని వరద బాధితులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సహాయ సహకారాలను ఎన్నడు మరువలేమని వరద బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలువాది పార్థసారథి, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శోభారాణి, జనసేన ఉపాధ్యక్షులు రాధా, ఇన్నమూరి నారాయణ, పైడిమర్రి సతీష్ మరియు ఎన్డీఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఇరిగినేనికి ఘనంగా నివాళులర్పించిన దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 20)

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇరిగినేని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయాల్లో మాట తప్పని, మడమతిప్పని మహానేతగా, అనునిత్యం ప్రజలతో, ప్రజల మధ్యనే రాజకీయ ప్రస్థానం కొనసాగించారని, మచ్చలేని రాజకీయ నాయకుడిగా, కనిగిరి ప్రజల గుండెచప్పుడు ఇరిగినేని తిరుపతి నాయుడు అని, ఇరిగినేని సేవలు చిరస్మరణీయమని దారపనిని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, గుర్రం రామ సుబ్బారావు, చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జునరావు పెద్దాయనకు ఘనంగా నివాళులర్పించారు.

## టీడీపీ నాయకులను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 20)

వైసీపీ మూకల దాడిలో తీవ్రంగా గాయపడి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న అద్దంకి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన తెదేపా సానుభూతి పరులు యోగేశ్వరరావు, సుబ్బారావు, దేవదాసు, శ్రీను,లక్ష్మీనారాయణ'లను శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ...ఈనెల 13న అద్దంకి మండలం ధర్మవరం గ్రామంలో తెదేపా సానుభూతి పరులు వినాయక నిమజ్జన విగ్రహం ఊరేగింపుగా వెళుతున్న సమయంలో పథకం ప్రకారం మాటువేసి విద్యుత్తు నిలుపుదల చేసి ముందుగానే సిద్ధం చేసుకున్న రాళ్ళు, కర్రలతో వైకాపా మూకలు మూకుమ్మడిగా దాడికి పాల్పడటం హేయమైన చర్య అని అన్నారు.గతంలో నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామాలను అభివృద్ధి బాటలో ముందుకు నడిపించామన్నారు. వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా పార్టీ కార్యకర్తలు పూర్తి సంయమనం పాటించాలని శ్రేణులుకు పిలుపినిచ్చారు.బాధితులకు అండగా ఉంటానని తెలిపారు.

## ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి

### ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

స్వచ్ఛత స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని రిమ్స్ మెడికల్ కళాశాల నందు మొక్కలు నాటే కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నగరపాలక సంస్థ వారు పంపిణీ చేసిన మొక్కలను రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి మొక్కలను నాటారు. ఆ తర్వాత కమిషనర్ మాట్లాడుతూ ఈ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మన ఒంగోలు నగరంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు ప్రతిరోజు వివిధ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రిమ్స్ కళాశాల నందు ఈ మొక్కలు నాటడం జరిగినది. అలానే ఒంగోలులో పార్కులలో కూడా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఉండే మొక్కలను మొక్కలను పెంచి నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంను అందించటానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, నగరపాలక సంస్థ డి ఈ పద్మజ, గణపతి పాల్గొన్నారు.

# ఘనంగా నటసామ్రాట్ అక్కినేని శతజయంతి వేడుకలు

### అలరించిన సినీ సంగీత విభావరి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

అజరామరమైన పాత్రలకు జీవం పోయటం ద్వారా నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని సూర్యశ్రీ ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ అన్నారు. ఎ.ఎన్.ఆర్. శతజయంతి సందర్భంగా అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉదయం కొత్తకూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న అక్కినేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి విగ్రహాన్ని అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అధ్యక్షులు కళ్ళగుంట కృష్ణయ్యను ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అభినందించారు. సాయంత్రం సి.వి.ఎన్. రీడింగ్ రూంలో ఆవరణలో అక్కినేని సినీ గీతాలతో నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. గాయనీగాయకులు బాలరాజు, హేమమాలిని, విజయ్, పూర్ణిమ, సంస్థ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణ పాడిన పాటలు అల్లరించాయి. పొన్నూరు వేంకట శ్రీనివాసులు వ్యాఖ్యానం రసవత్తరంగా సాగింది. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ఘంటసాల శతజయంతి అన్న సంతర్పణ కార్యక్రమాన్ని మండువా మురళికృష్ణ ప్రారంభించారు. అనంతరం అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య అతిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోడపాటి %ఖిఅ% నవీన్, ఆలూరు రామారావు, బేతంశెట్టి హరిబాబు, తొట్టెంపూడి కృపారావు, మండవ సుబ్బారావు, ఓరుగంటి ప్రసాద్, సి.హెచ్.లక్ష్మీనారాయణ, పొన్నలూరు జానకీరామ్, గుర్రం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం..మనసున్న ప్రభుత్వం.. మన అందరి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 20)





అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకుంది కూటమి సర్కారు. దిగ్విజయంగా 100 రోజులు ప్రజా పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం మాచర్ల పట్టణం, 22వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల టౌన్ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కేశవరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, నారి యలమంద,మాచర్ల నియోజకవర్గ సెల్ వజ్రా నాయక్,బిజెపి నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు,90వ బూత్ ఇంచార్జ్ నీలం రాజు,57వ బూత్ ఇంచార్జ్ కొమెర శీను,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత కార్యదర్శి కొమెర శివ,కౌన్సిలర్ మదర్ సాహెబ్,తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు,కొమెర అనంతరాములు,మంజుల అంజి,బత్తుల రమణ,బత్తుల అమర్,మాచర్ల వాసు,కొట్టి వెంకటేశ్వర్లు, దేరంగుల వెంకటేశ్వర్లు, పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్,జనసేన నాయకులు కొమెర లాలాకృష్ణ, బిజెపి నాయకులు సురేష్, బత్తుల మల్లికార్జున, బత్తుల చిన్నబ్బాయి,బత్తుల దుర్గారావు,బత్తుల కుమార్, కొమెర సాంబ, తదితర తెలుగుదేశం, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్)తో పటిష్ట భద్రత

### ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ఈ నెల 20వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని మద్దిరాలపాడులో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి రానున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సా రియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ , ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లు స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్‌ను పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు, బందోబస్తు, భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. మద్దిరాలపాడు గ్రామంలో సభ జరుగు ప్రదేశంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా, రూట్ -రూఫ్ -టాప్ ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. వారి వెంట అడిషనల్ ఎస్పీలు శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, ఐఎస్‌డబ్ల్యూ డిఎస్పీ శాంత రావు, ఒంగోలు డిఎస్పి శ్రీనివాసరావు, ఏ ఆర్ డిఎస్పి చంద్రశేఖర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోషకహార కేంద్రంలో మహోత్సవాలు








(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 20)

ఈ నెల 20వ తేదీన కనిగిరి మండలం కంచర్ల వారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్. పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. అంగనవాడి కేంద్రంలో పోషక పదార్థాలతో లోగోను ప్రదర్శించి, గర్భిణీలు, బాలింతలు,పిల్లలు, పెద్దలకు పోషకాహార ప్రాముఖ్యతను గురించి తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారంతో పాటు తృణ,పప్పు ధాన్యాలు, ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. గర్భిణులు శ్రీమంతం చేశారు. రాగి పిండితో రాగి లడ్లు ఎలా తయారు చేయాలో కార్యకర్తలు స్టవ్ మీద చేసి చూపించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కేంద్రంలో పరిసరాను శుభ్రం చేసిన అనంతరం గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించిరి. కార్యక్రమంలో ఎమ్మెస్ కేవి. శాంతకుమారి కార్యకర్తలు కళ్యాణి ,సరస్వతి, ధనమ్మ, సుజాత,జ్యోతి, రవణమ్మ, భాగ్యలక్ష్మి హెల్పర్ ధనలక్ష్మి గర్భవతులు, బాలింతలు, పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎంపీ మాగుంట పర్యటన వివరాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 22వ తేదీ జరిగే పర్యటన కార్యక్రమాలు ఎంపీ కార్యాలయం తెలిపింది. ఉదయం 8.30గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులోఉంటారు. ఉదయం 09.30 గంటలకు ఒంగోలులో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్దనున్న మాజీ మంత్రి, కీ.శే. దామచర్ల ఆంజనేయులుగారి 17 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10గంటలకు టంగుటూరు మండలం మల్లవరప్పాడు గ్రామంలో కీ.శే. దామచర్ల ఆంజనేయులుగారి 17 వర్ధంతి సందర్భంగా ఆయన ఎన్.టి. రామారావు విగ్రహాలకు పుష్పమాలంకరణ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 10.30గంటలకు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో దామచర్ల కుటుంబం నిర్వహించే మాజీ మంత్రి, కీ.శే. దామచర్ల ఆంజనేయులుగారి 17 వర్ధంతి సందర్భంగా ఆయన ఎన్.టి. రామారావు విగ్రహాలకు పుష్పమాలంకరణ, పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఉచిత వైద్య ,రక్తదాన శిబిరం, జాబ్ మేళా, అన్నదానం , సంస్కరణ సభ కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 02.30 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.





# నారా లోకేష్‌ను కలిసిన వక్కలగడ్డ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)

రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను అమరావతిలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లిఖార్జున్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు ఈ సందర్భంగా వక్కలగడ్డ లోకేశ్కు తెలిపారు. త్వరలోనే మార్కాపురం జిల్లా కూడా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# 14వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం








**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 20)**

**పొదిలి నగర పంచాయతీ పరిధిలోని** 14వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనలతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంటింటికి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లికార్జున, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు దివ్వేల మురళి, మేడా చిన్న సుబ్బా, వెంకటేశ్వర్లు (సరైనోడు), మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ముని శ్రీనివాసులు, ఆరిక రాము, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, సామి రాజా, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మదన వేణుగోపాలస్వామి దేవస్థానంలోని టీవీ మాయం



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 20)**

పామూరు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానం ఈవో నరసింహ బాబు శుక్రవారం అకస్మాత్తుకంగా తనిఖీ చేశారు పురాతన ఆలయంలో ఉదయాన్నే స్వామివారి నిత్య నైవేద్యాలు అందించేందుకు పురోహితులు లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు పక్కనే ఉన్న మదన వేణుగోపాలస్వామి ఆలయానికి భక్తులు ఇచ్చిన టీవీ మాయమవుటంపై ఆశ్చర్య వ్యక్తం చేశారు. బాధితులపై చర్యలు తీసుకోనున్నట్లు ఈవో తెలిపారు.

## హెచ్ఐవీ, టీబీపై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 20)**

చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో ఈరోజు మల్లవరం గ్రామలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ 2024(మీకు తెలుసా) క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంప్‌లో ప్రకాశం జిల్లా జోనల్ సూపర్వైజర్ భాస్కర్ పాల్గొని హెచ్ఐవీ వ్యాధి ఏ విధంగా వస్తుంది. ఏ విధంగా రాదు హెచ్ఐవీ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి పాంప్లెట్స్ అందజేసి చెప్పారు. హెచ్ఐవీ, టీబీ టెస్ట్‌లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తారని ఈ వ్యాధికి గురైన వారికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు ఉచితంగా ఇస్తూ వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని జోనల్ సూపర్వైజర్ కె.భాస్కర్ చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.సి.టి.సి ల్యాబ్ టెక్నీషియన్ బి.శ్రావణ్ గారు.టిబి సూపర్వైజర్ కుమారి, మ్.ల.హెచ్. పి సుజాత, ఏ.ఎన్.ఏం, ఆశ వర్కర్స్ మరియు సి.ఎల్.డబ్ల్యా గాంధీ పాల్గొన్నారు.

## జగన్ వలన రాష్ట్రం అప్పుల పాలు

### యాగంటి మల్లికార్జున్‌రావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 20)**

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా మాచర్ల పట్టణ 22వ వార్డులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం సభ కార్యక్రమంలో యాగంటి మల్లికార్జున్ రావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో జరిగిన నష్టం కంటే దుర్మార్గుడు అవినీతిపరుడు అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల జరిగిన నష్టం వల్లనే ఆంధ్ర రాష్ట్ర అధోగతి పాలే అప్పులపాలు అయింది. గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారు. అని తెలిపారు.ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు మ్యానిఫెస్టో పెట్టారు. కూటమి పార్టీలు అందులో భాగంగా మొదటి వంద రోజుల్లోనే చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి సభాముఖంగా వెల్లడించారు. యాగంటి మల్లికార్జునరావు, ఇప్పుడు మన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలోనే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేక పోయినా దాదాపు 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వితంతువులకి 4000 వేలు వికలాంగులకు 6000 వేలు రూపాయలు వారి గడప వద్దకే వెళ్లి అందిస్తున్నాము అని వెల్లడించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 అధికారంలోకి ఎక్కిన వెంటనే పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లను రద్దు చేశాడు. మళ్లీ మన కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 175 అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి పేద ప్రజలు ఆకలి తీరుస్తున్న ప్రజా నాయకుడిగా చంద్రబాబు. పవన్ కళ్యాణ్ అని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు మెగా డీఎస్సీ ద్వారా 16400 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. త్వరలో వారికి నియమకాలు చేపడుతుంది. అని కూటమి ప్రభుత్వం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల రాజధాని అమరావతి నిర్మించడానికి 15 వేల కోట్లు మరియు పోలవరం ప్రాజెక్టు 12500 కోట్లు నిధులు ఈ 100 రోజులలోనే సాధించటం జరిగిందని వెల్లడించారు.గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు బకాయిలు చెల్లిచకుండా ఉంటే మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులకు నష్టం రాకూడదు అని వెంటనే 1600 కోట్లు విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపారని సభాముఖంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆస్తులు దోచుకోవటానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ యాక్ట్ చట్టాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రజల ఆస్తులను కాపాడిన దీశాలి మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు. మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ముక్తకంఠంతో సభాముఖంగా వెల్లడించారు.రాష్ట్ర మహిళలు కోసం ఉచిత బస్సు ప్రయాణం కోసం 1500 బస్సుల కొనుగోలు కోసం ఆర్డర్ ఇచ్చారని వెల్లడించారు.అలాగే మా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి. ఈ 100 రోజుల్లోనే ఉప్పలపాడు నుంచి ముట్టుకూరు రోడ్డు వేయడానికి 4 కోట్లు మరియు రెంటచింతల మండలానికి సంబంధించి వాటర్ గ్రిడ్ పథకం కింద 8 కోట్లు సాధించడం జరిగిందని మరియు మాచర్ల నియోజకవర్గ యువతి యువకుల కోసం దాదాపు 54 సాఫ్ట్వేర్ కంపెనీలను మాచర్లకి తీసుకుని వచ్చి 900 మంది యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించి వారి జీవితాలలో వెలుగు నింపారు. మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి ,మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహ రావు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, జనసేన పట్టణ అధ్యక్షులు లాల్ కృష్ణ ,బిజెపి పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్, కౌన్సిలర్ మదర్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ పట్టణ

## సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన సదస్సు




**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 20)**

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నాడు సమాచార హక్కు చట్టం -2005 పైన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు,గ్రామ స్థాయి అధికారులకు, రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ చట్టం ఉద్యేసం అధికార యంత్రాంగంలో పరదర్శకత, జవాబు దారి తనం తీసుకురావడం, అవినీతిని అరికట్టడం,ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించి,పరిమిత ద్రవ్యవనరులను సమర్ధవంతంగా వినియోగించటం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.నాసర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో దరఖాస్తు రుసుము ఎలా చెల్లించాలి,చట్ట పరిధిలో సెక్షన్‌ల గురించి వివరించారు. దోర్నాల తహసీల్దార్ కిన్నెర శాంతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ 5(1)మేరకు పిఐఓ,ఏపీ ఐఓ ఉంటారు.సమాచారంకు సమాచారం తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ చట్టాన్ని రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఉపయోగించుకొని ఎలాంటి సమాచారాన్ని అయినా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంఈఓ మస్తాన్ నాయక్, హౌసింగ్ ఏఈ శివ శంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యన సహకులు, రైతులు, పాల్గొన్నారు.

## ఇరిగినేనికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర, రాష్ట్ర కార్యదర్శి కోటపాటి





**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 20)**

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కోటపాటి జనార్ధన్ ఇరువురు కలిసి ఇరిగినేని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాజకీయాల్లో మాట తప్పని, మడమతిప్పని మహానేతగా, అనునిత్యం ప్రజలతో, ప్రజల మధ్యనే రాజకీయ ప్రస్థానం కొనసాగించారని, మచ్చలేని రాజకీయ నాయకుడిగా, కనిగిరి ప్రజల గుండెచప్పుడు ఇరిగినేని తిరుపతి నాయుడు అని, ఇరిగినేని సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో నీటి శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 20)**

పామూరు మండలం లోని బొట్లగూడూరు గ్రామంలో తాగునీటి సౌకర్యం నీటి శుద్ధ జల కేంద్రాన్ని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పున ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వం హయంలో ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం నీటి శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్లక్ష్యంగా వదిలేయడంతో నిరుపయోగంగా మారింది. శుక్రవారం కోటపాటి జనార్ధన్ తన సొంత నిధులతో దానిని తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు , టిడిపి నాయకులు , జనసేన నాయకులు పాల్గొన్నారు.

## భద్రతా వారోత్సవాల సందర్భంగా రైల్వే సిబ్బందికి బిజెపి సన్మానం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 20)**

రైల్వే భద్ర్యతా వారోత్సవాల సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో స్టేషన్ ఏస్ ఐ కె పిచ్చిరెడ్డిని సన్మానించారు. ప్రతి రోజూ కొన్ని లక్షల మంది ప్రయాణికులు రైల్వే ల ద్వారా తమ గమ్య స్థానాలకు వెళు తున్నారు వారికి ఎటువంటి అభద్రతబావం కల్గకుండా భద్రతా సిబ్బంది ముఖ్య పాత్ర పోషించడం ఎంతో గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,బీజేపీ యువ నాయకులు కృష్ణ ,టీడీపీ నాయకులు లకుమారపు శ్రీను పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా రైల్వే సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్,కానిస్టేబుల్స్ శేషయ్య,సాంబశివ రావు,రసూల్ పాల్గొనడం జరిగింది.